**కథ**

ఎంత పచ్చదనం? కనుచూపు మేరలో పచ్చదనం తప్ప మరేమీ కనిపించటం లేదు. మీరు చాలా అదృష్టవంతులు అన్నాడు హైదరాబాదు నుండి గోదావరి జిల్లా వచ్చిన హరినాథ్ పరవశించిపోతూ.

హరినాథ్ సూర్యతో కలసి పనిచేస్తున్న సామాజిక శాస్త్ర పరిశోధకుడు, నీకు నచ్చినంత కాలం ఇక్కడ ఉండి, ఈ ప్రదేశం అంతా చూసి వెళ్ళు. మావాడు నీకు అన్నీ చూపిస్తాడు అన్నాడు సూర్య వాళ్ళ అన్నయ్య వీరకుమార్ హరినాథ్ వైపు ప్రేమగా చూసి. తప్పకుండా అన్నా! నా పరిశోధనలో భాగంగా నాకొచ్చిన ఈ అవకాశాన్ని ఎంతమాత్రము చేజార్చుకోను అన్నాడు హరి నవ్వుతూ.


భోజనాలు రెడీ అన్న చెల్లి మాటకు అందరూ మేడ దిగి డైనింగ్ టేబుల్ చుట్టూ కూర్చొన్నారు.

భోజనాలయ్యాక ముగ్గురూ మేడమీదికి చేరుకున్నారు. ఉదయం నుండీ మిమ్మల్ని ఒక ప్రశ్న అడగాలని అనుకుంటున్నాను, కొంచెం వివరంగా సహాధానం కావాలి అన్నాడు హరి. ఇంకెందుకు ఆలస్యం అడవ ఎన్నట్టుంగా కళ్లతోనే సైగ చేసాడు వీరకుమార్. కోస్తాంధ్ర అంటే చాలా అభివృద్ధి చెందిందని, తిండికి లోటుండదని, మాల మాదిగల జీవితాలలో కూడా గుణాత్మక మార్పు ఉంటుందని విన్నాను. కాని నేను చూసినంత వరకూ ఆ మార్పు కనిపించలేదు. ఈ పేటలో అంతా పాతకాలం నాటి తాటాకు ఇళ్ళు, నగిషీలేని డాబా ఇళ్ళు కనిపిస్తున్నాయి. కేవలం ఒకటి రెండు ఇళ్ళు మాత్రమే పరిపూర్ణమైనట్టుగా కనిపిస్తున్నాయి. ఇంతకీ అభివృద్ధి ఎక్కడ ఉంది అంటూ ముగించాడు హరి. చిన్నగా నవ్వి, ఇక్కడ 90 శాతం ఇళ్ళల్లో చంద్రబాబు అవసరం లేకుండానే కలర్ టీ.వీ.లు కొనుకున్నారు, 10 శాతం ఇళ్ళల్లో ఏదో ఒకరకమైన హోమ్ థియేటర్లు ఉన్నాయి అన్నాడు వీరకుమార్. మ్.. బాగానే వుంది. మరి చదువుకున్నోళ్ళు, ఉద్యోగస్తులు ఎంతమంది ఉంటారు కొంచెం ఆత్రుతగా అడిగాడు హరి.

ప్రస్తుతం ఈ పేటలో ఉండి ఉద్యోగం చేస్తున్న మగవాడిని నేనే. ముగ్గురు ఆడపిల్లలు అత్తవారింటి దగ్గర ఉంటారు అని అసంపూర్ణంగా ముగించాడు వీరకుమార్. అంటే ఈ మాదిగ పేటలో మొదటి తరం ఉద్యోగులు మీరేనన్నమాట, కనిపెట్టినట్టుగానే అన్నాడు హరి. లేదు, చదువు మా నాన్నల కాలంలోనే ప్రారంభం అయ్యింది. వాళ్ళల్లో నలుగురు ఉద్యోగస్తులయ్యారు. కానీ అందరూ ఊరికి దూరంగానే ఉద్యోగస్తులయ్యారు. కానీ అందరూ ఊరికి దూరంగానే ఉద్యోగాలు చేసారు. కేవలం మానాన్న ఒక్కడే చివరి రోజులలో ఇక్కడికి వచ్చేసాడు. అంటే స్వాతంత్ర్యం వచ్చిన 62 సంవత్సరాలలో మాపేటలో ఉద్యోగస్తులు 8 మంది. ఇక్కడే ఉండి ఉద్యోగం చేసినవాడిని నేనొక్కడినే అని ఊపిరి పీల్చుకున్నాడు వీరకుమార్.

"మీకు రిజర్వేషన్ ఉంది కదా! అన్నింటికి ప్రభుత్వమే చూసుకుంటుంది అంటారు. ఇన్నాళ్ళలో కేవలం 8 మంది ఉద్యోగస్తులేనా? ఇట్లయితే పెద్ద చదువులు ఎంతమంది చదివారు?" ఇంకా ఏదో తెలుసుకోవాలన్నట్టుగా అడిగాడు హరి. అందరూ అలానే అనుకుంటారు హరీ. సామాజిక, ఆర్థిక పరిస్థితులతో పోటీ పడి బ్రతుకు సాగిస్తున్న వీళ్ల జీవితాలలోకి తొంగి చూసిందెవరు. పథకాల అమలుపై మనసు పెట్టిందెవరు. ఇప్పటివరకూ డిగ్రీ పూర్తిచేసి, పి.జి చేసిన వారు మాలో నలుగురు. ముగ్గురు మా ఇంట్లోనే. మళ్ళీ మా ఇంట్లో నుండే ఇప్పుడు పి.హెచ్.డి చేస్తున్న మా తమ్ముడు, చెప్పి ఆపాడు వీరకుమార్.

"అంటే ఇప్పటి వరకూ చదువుకున్న వాళ్ళూ ఈ పేటకోసం ఏమీ చేయలేదన్నమాట" సూటిగా వీరకుమార్ కళ్ళల్లోకి చూస్తూ అన్నాడు హరి. ఘాటుగా ఆ తగిలిన ఆ మాటకు అవాక్కయి, కొంత అసహనంగా కుర్చీలో వెనక్కి వాలాడు వీరకుమార్. 'సారీ అన్నా అప్రయత్నంగా అనేసాను" ఏదో అనబోయాడు హరి. తప్పులేదు హరీ, నువ్వు చెప్పిందీ నిజమే. నేనేమీ చేయలేకపోయాను. చేయాలని లేక కాదు, కేవలం చేయలేక. నాకు నేనే పెట్టుకున్న ఎన్నో పరిమితులు, చెప్పలేనంత అసహనం, పరిష్కారం లేదేమోనని అనుమానం, ఇలాంటి ఫీలింగ్స్‌తో పధ్నాలుగు సంవత్సరాలుగా కుమిలిపోతున్నాను. – ఇన్నేళ్ళలో ఈ ప్రశ్న అడిగినవాడివి నీవే.



తప్పకుండా నా భావాలను నీతో పంచుకుంటాను అంటూ మొదలు పెట్టాడు వీరకుమార్.

నాకు పెళ్లయి పదిహేనేళ్లయింది. దానికి ఒక సంవత్సరం ముందే ఉద్యోగం వచ్చింది. నేను ఈ ఊరిలో ఉండడం మొదలు పెట్టింది అప్పుడే. నాన్న ఉద్యోగం వలన అప్పుడప్పుడు వచ్చిపోవడం తప్ప ఊరిలో ఎక్కువకాలం ఉండలేదు. నా కాపురం ఇక్కడ మొదలయిన రోజే అనుకున్నాను. ఇక భవిష్యత్తులో మా పేట వాళ్లంతా చదువుకోవాలి. మంచి ఉద్యోగం సంపాదించాలి, మేమంతా కలిసి గడపాలి. కానీ ఆ కల ఇప్పటివరకూ తీరలేదు. మొదట్లో అంతా బావుండేది. నాన్న కూడా ఇక్కడికే వచ్చేసారు. అంతా కలిసే ఉండే వాళ్ళం. పేటలో అందరూ ఇంటికి వచ్చిపోతుండేవారు. నాన్న ఉద్యోగం వలన వాళ్ళింట్లో వస్తువులకన్నా మా ఇల్లు వారికి గొప్పగా కనిపించేది. మా అమ్మ అన్నీ వాళ్లకి వివరంగా చెప్పేది. ఒక సంవత్సరం బాగానే గడిచింది. ఆ తరువాత ఏమైందో తెలియదు. పేటలో ఏదో మార్పు వచ్చింది. చదువుకోమని చెప్పడం బూతు అయిపోయింది. రోజు రోజుకూ మా ఇంటి ముందు చెత్త పేరుకు పోతుంది, మా ఇంటి గోడలపై పిచ్చి పిచ్చి రాతలు కనిపిస్తున్నాయి. చిన్న అవకాశం వచ్చినా అందరూ మూకుమ్మడి దాడి చేస్తున్నారు. ప్రతీ పనికి ఏదో రకంగా అడ్డుపడుతున్నారు. ఏదైనా అడిగితే నీ ఉద్యోగం ఉంటే నువు తిను, మా జీవితాలలోకి రాకు అంటున్నారు. ఇంకా వివరంగా చెప్పాలంటే, నేను ప్రహరీ కట్టడానికి ఇసుక, ఇటుక తీసుకువస్తే పని ప్రారంభించడానికి నెల. పట్టింది. ప్రతీ రోజూ ఏదో గొడవ. వీళ్లందరికీ నేనే పెద్ద అడ్డంకి అయ్యాను.

"అమ్మో అంత దారుణమా"... కారణం?...ఆగాడు హరి

'అసూయ' సూటిగా హరి కళ్లల్లోకి చూసి అన్నాడు వీరకుమార్. జాతి మొత్తాన్ని ఓ చదువుకున్నోడు అలా అనడం జీర్ణించుకోలేకపోయాడు హరి. "నేనొప్పుకోను" గట్టిగా అనేసాడు హరి. చాలా సీరియస్ సాగుతున్న చర్చలో అన్నదమ్ములిద్దరూ రిలాక్స్‌డ్‌గా నవ్వేసారు. హరికి ఏమీ అర్థం కాలేదు. నేనింత సీరియస్‌గా అంటుంటే మీరు నవ్వుతారేంటి. ఆ మాట అనడానికి మీకు సిగ్గనిపించడం లేదా? ఆపుకోలేక అడిగాడు హరి. ఈ సారి సమాధానం చెప్పడం సూర్య మొదలు పెట్టాడు.

హరీ! మొదట్లో మేము అలాగే అనుకున్నాము. చివరికి ఈ పేట వదిలేసి వెళ్ళిపోదాము అనుకున్నాము. ఉద్యోగస్తులు పేటల్లో ఇందుకే ఉండరేమో అనుకున్నాము. మా కుటుంబ ప్రార్ధనలో ఈ విషయం చర్చకు రాని రోజు



లేదు. ఆ తరువాతే అర్ధమయింది మా వాళ్ళ అమాయకత్వం ఎత్తు ఎవరెస్టు అని. ఈ మొత్తం మార్పుకి కారణం ఒక 'ఎండు కొబ్బారాక ు' అని ఆగాడు సూర్య. వాట్ నాన్సెన్స్ ఆర్ యు స్పీకింగ్, వై ఆర్ యు రొమాంటిసైసింగ్ ఇట్. టెన్షన్ తట్టుకోలేక అడిగాడు హరి. కూల్ హరి కూల్. ఐయామ్ నాట్ రొమాంటిసైసింగ్ ఇట్ ఇట్ ఈజ్ ట్రూ. కేవలం ఒక ఎండు కొబ్బరాకు ఇన్ని వివాదాలకు కారనమయిందంటే ఎవరికైనా నమ్మడం కష్టమే. వివరంగా చెబుతాను విను.

ఈ ఊరిలో గత కొన్ని సంవత్సరాలుగా పోరంఒకు భూమిని అనుభవిస్తున్న ఆసాముల వివరాలు కనుక్కొని, భూమిలేని వారి పేర్లు జోడించి రెవెన్యూ అధికారులకు ధరఖాస్తు చేయించాడు అన్నయ్య. తద్వారా వారి జీవన స్థాయి మారుతుందని ఆశించాడు. ఇది ఊర్లో ఉన్న పెద్దకాపులకు అస్సలు నచ్చేది కాదు. ఒక్కసారిగా మాదిగలకు ఇంత తెలివి ఎక్కడినుండి వచ్చిందని ఇబ్బంది పడిపోయేవారు. కొత్తగా ఉద్యోగం వచ్చిన మాదిగవాడే ఇలాంటి సలహాలు ఇస్తున్నాడని అనుమానపడ్డారు. కాకపోతే సరైన ఆధారాలు లభించక తర్జన భర్జన పడుతూండేవారు. ఎవరు ఏమనుకున్నా ధరఖాస్తు మాత్రం చేరవల ని అధికారులకు చేరిపోయింది. భూ పంపిణీకి రంగం సిద్ధమయ్యింది.

ఒక్క ఎండు కొబ్బరాకు
కోసం నిజం చెప్పేసాడు
అంటూ ముగించాడు సూర్య. "
ఆ కొబ్బరాకు ఎందుకు పనికి
వస్తుంది. దానితో సూరిగాడు
ఏం చేస్తాడు" అంటూ అడిగాడు
హరి కొబ్బరాకు వెనుక
రహస్యమేంటో
తెలుసుకుందామని.
నువ్వనుకున్నంత పెద్ద
కారణమేమీ లేదు.

ఇది ఇలా జరుగుతుండగా ఓ రోజు సూరిగాడు ఓ పెద్ద కాపు పొలంలోకి గడ్డి కోసుకోవడానికి వెళ్ళాడు. గడ్డి కోసుకుంటుండగా, సూరిగాడికి దూరంగా కనిపిస్తున్న ఒక వస్తువుపై కన్ను పడింది. మెల్లగా నాకు అది కావాలి అయ్యగోరు అని అడిగాడు పెద్దకాపు వైపు దీనంగా చూస్తూ. ఒరే సూరిగా నువ్వు ఆమాత్రం అడగాలంట్రా, తీసుకో అనేసరికి, సూరిగాడు ఎగిరిగంతేసాడు. గబగబా ఆ వస్తువును తన స్వంతం చేసుకొన్నాడు. సూరిగాడు కళ్ళల్లో ఆనందం చూసిన పెద్దకాపు, ఒరే సూరిగా మా పొలాల మీద ఎవర్రా కంప్లైంట్ ఇచ్చారంట. మేమేం ద్రోహం చేశాంరా వాడికి అని అడిగాడు. సూరిగాడు ఆనందం ఒక్క సారిగా ఆవిరైపోయింది, ఆ లిస్టులో ఉన్న వాడి పేరు తెలిసిపోయిందేమోనని భయం వేసింది. ఐదు నిమిషాలు క్రితం తన పొందిన సహాయానికి రుణం తీర్చేసుకోవాలనుకున్నాడు. తనకంటూ ఏ నేరం లేదని నిరూపించుకోవాలనుకున్నాడు. అందుకే పేటలో ఎవ్వరికి ఏమీ తెలియదని, అంతా వీరకుమార్ ఆలోచనేనని చెప్పేసి బరువు దించేసుకున్నాడు. పెద్దకాపు మొహంలో నవ్వు, ప్రశాంతత మెల్లగా మాయమయి, ఎర్రగా తయారయ్యింది. ఇదంతా గమనించే సమయం సూరిగాడికి లేదు, వీలైనంత త్వరగా అక్కడనుండి బయటపడాలని పారిపోయాడు. ఒక్క ఎండు కొబ్బరాకు కోసం నిజం చెప్పేసాడు అంటూ ముగించాడు సూర్య. " ఆ కొబ్బరాకు ఎందుకు పనికి వస్తుంది. దానితో సూరిగాడు ఏం చేస్తాడు" అంటూ అడిగాడు హరి కొబ్బరాకు వెనుక రహస్యమేంటో తెలుసుకుందామని. నువ్వనుకున్నంత పెద్ద కారణమేమీ లేదు. తెచ్చి పొయ్యిలో పెట్టుకోవమో, కొబ్బరి చీపుర్లు తయారు చేయడమో చేస్తాం అంతే. కాని క్షణం సూరిగాడికి ఇవి తప్ప ఏమీ తెలియదు. తన సమాధానం ఇంత వెనుకబాటుకు కారణమయిందని తనకు ఇప్పటికీ తెలియదు.

ఒక్కడు చదువుకుంటేనే ఇంత తలపోటుగా తయారైతే ఇక అందరూ చదువుకుంటే... ఆలోచిస్తేనే పెద్దకాపుకు తలతిరిగిపోయింది. మనసు చాలా వేగంగా పనిచేసింది. తన వాళ్ళందరినీ పిలిచాడు. తన బుర్రలో ఆలోచనను అందరికీ పంచాడు. అందరూ... అందరూ భేష్ అన్నారు. క్షణాల మీద అమలుకు నిర్ణయం తీసుకున్నారు. మా వాళ్ళందరినీ పిలిపించాడు. ''ఒరేయ్, వీరకుమార్ చదువుకుంటే మీ కేమొస్తుందిరా. వాడికి జీతమొస్తుంది, వాడు బ్రతుకుతాడు. మీ బ్రతుకులనేమైనా మార్చగలడా? మీకేమైనా ఇవ్వగలడా? మీరు పనోళ్ళు, మేము యజమానులం. మేము మీకు జీతం ఇస్తాం, మీరు మాకు పనిచేసిపెడతారు. ఎప్పుడైనా కలిసుండేది మనమే. అదీకాక వీరకుమార్‌కి చదువుకున్న పొగరు" అన్నాడు. ఆ మాటలు ఈ జనాల మనసుల్లో బాగా నాటుకొన్నాయి. అందుకే యజమానులకే బాసటగా నిలిచారు. ఒక చదువుకున్న వాడు తన పేట మొత్తానికి అవసరమైన డబ్బుని అందించడం కన్నా అంతకన్నా విలువైన జ్ఞానాన్ని ఇవ్వగలడని తెలుసుకోలేకపోయారు. ఒక మాదిగ వ్యక్తి చదువుకోవడం వల్ల మగతా వారికి, తన జాతికి ఇంత నష్టమో, తన చదువు జాతి మొత్తం అభివృద్ధిని తన ప్రమేయం లేకుండా ఆపేస్తుందని ఆరోజే మాకు తెలిసింది.

హరినాధ్‌కి నిజంగానే ఏమీ అర్థం కాలేదు. ఇందాక తనలో ఉన్న కోపం ఇప్పుడు లేదు. తను తెలుసుకోవాలన్న అభివృద్ధి ఇలా ఉంటుందని ఊహించలేదు. మరి ఆ తరువాత మీరు ఇంక ఏమీ చేయలేదా? ఈ సారి గొంతులో ఆవేశం లేదు, తెలుసుకుందామన్న ఆశ తప్ప. అలా ఏమీ లేదు హరీ. మళ్ళీ చెప్పడం మొదలు పెట్టాడు సూర్య. ఈ మధ్య కాలంలోనే నలుగురు ఇంటర్మీడియెట్ పాసైయ్యారని తెలిసి, సంతోషంతో వాళ్ళందరింటికీ వెళ్ళి, ఇంకా పైచదువులు చదివించాలని, మంచి భవిష్యత్తు ఉంటుందని చెబుతున్న నా వైపు వాళ్ళు అనుమానంగా చూస్తుంటే, ఒక ద్రోహి మాటలను వింటున్నట్టు వింటుంటే, అవగాహనాలోపంతో వాళ్ళ కన్న బిడ్డల భవిష్యత్తునే పణంగా పెడుతుంటే ఇప్పటికి 'ఎండు కొబ్బరాకు' ఎంత బలంగా పనిచేసిందో అర్థమయింది. అప్పటికీ ఇప్పటికీ కొంచెం మార్పు వచ్చింది. కారణం లేకుండా ఎదురు తిరిగే దగ్గరనుంచీ, మనలను ఇబ్బంది పెట్టకుండా వుంటున్నారు. కానీ మన ఆలోచనలను అర్థం చేసుకొని, మన ఆంతర్యాన్ని గ్రహించి, వాళ్ల జీవితాలను బాగు చేసుకుంటే మనందరికీ బావుంటుంది. మన పేట అభివృద్ధి చెందుతుంది.

ఈ మాటల సందడిలో ఎప్పుడు తెల్లారి పోయిందో వాళ్లకు తెలియలేదు. హరి ఒక్కసారి మేడంతా తిరిగి చూసాడు. సూరిగాడు ఇల్లెక్కడ అని అడిగాడు. పాతకాలం తాటాకుల ఇంటిముందు బక్కగా చిక్కిపోయి, కూర్చోవడానికి కూడా ఓపికలేక, ఎవరూ పట్టించుకోకపోవడం వలన, ఏడుస్తూ దూర్చున్న సూరిగాడిని చూసిన తరువాత, వీరకుమారు వైపు తిరిగి అన్నా, ఇంత వరకూ ఎన్నో భరించారు. అయినా ఇక్కడే ఉన్నారు. దయచేసి మీ నిర్ణయం మార్చుకోవద్దు. తప్పకుండా మీ కలఫలించే రోజు వస్తుంది అంటూ వీరకుమార్‌ను గట్టిగా హత్తుకున్నాడు. ''నేను అదే ఆశతో ఉన్నాను. ఆ తరువాత సూరిగాడికి భూమి వచ్చింది. ఇళ్లల్లో నేను చెప్పినవన్నీ వచ్చాయి. కానీ మార్పు రాలేదు. అందుకే ఇక నుండీ నా దృష్టి అంతా చదివించడమే. వీళ్ళందరి జీవితాలని పరిపూర్ణంగా మార్చగల శక్తి కేవలం చదువుకు మాత్రమే ఉంది. దళితుల అభివృద్ధి కోసం ఎవరూ పెద్ద పెద్ద త్యాగాలను చెయ్యొద్దు. మీ బంధువులలో ఎవరో ఒకరికి మనస్ఫూర్తిగా సహాయం చేయండి. మీ ధృక్పధాన్ని పంచండి, భవిష్యత్తులో వాడు మీకు తోడవుతాడు. మీ సైన్యంలో ఒకడవుతాడుజ పేటల్లో ఉద్యోగస్తులంతా ఈ మాత్రం పాటించినా మనం చాలా మార్పును చూడొచ్చు" అని చెప్పుకుపోతున్న వీరకుమార్, హరినాధ్‌కు యుద్ధానికి సిద్ధపడ్డ సైన్యాధ్యక్షుడిలా కనిపించాడు.

- దిగుమర్తి సురేష్ కుమార్
9490218640